

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 234 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం, 24, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దేశం ఎటు పోతుంది !



దేశంలో విద్యార్థుల ఆందోళనలు, సుప్రీంకోర్టు వైఖరి, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ డాక్టర్ బరిగెల శివ సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులపై జరిగినట్లు చెబుతున్న పోలీసు చర్యలపై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించకపోవడం నిరాశ కలిగించిందని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థను పరిరక్షించే అంశంలో యువత పోరాటాలను గౌరవించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, న్యాయవ్యవస్థ స్పందనపై పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, దేశ యువత ఆందోళనలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాఖ్యలను హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)








**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

- సుప్రీమ్ సీజే వాక్యాలు శోచనీయం
- న్యాయస్థానానికి నచ్చని దేశ యువత!
- సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి వాక్యాలపై దుమారం
- కేసు విచారించేందుకు నిరాకరణ
- దేశం ఎటు పోతుందో ఎవ్వరు పసిగట్ట లేకపోతున్నారు
- అరాచక శక్తులను పోగుచేసి దాడులు చేయిస్తున్న ఆర్ఎస్ఎస్
- ఎన్జీవో సంఘాలపై అబండాలు వేస్తున్న కేంద్రం
- ఆర్ఎస్ఎస్ బిజెపి నడుపుతున్న ఎన్జీవో సంఘాలకు నిధులు ఎక్కడివి
- సమయం లేదు కేసు విచారించలేమని తేల్చేసిన సుప్రీం
- దేశ యువత ఆవేశపరులు కాదు ఆలోచనపరులు
- దేశంలో పట్టు కోల్పోతున్న బిజెపి

డాక్టర్ బరిగెల శివ

## నీట్ అంశంపై కాంగ్రెస్ ఆందోళన

సోనియా, ప్రియాంక గాంధీలతో కలిసి ధర్నాలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

విద్యార్థులపై లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించిన ఎంపీ..

నీట్ పేపర్ లీకేజీపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరపాలని డిమాండ్



2

## నీట్ వివాదంపై మళ్లీ రాజకీయ దుమారం

ప్రధాని వీడియోపై రాహుల్ గాంధీ విమర్శలు..

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్



2

## నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని మోదీ స్పందన

లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవు ప్రధాని

2



## ఒకే మండపంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లను పెళ్లాడిన యువకుడు..

### వైరల్ వీడియోపై దేశవ్యాప్తంగా చర్చ



ఉత్తరప్రదేశ్‌లో వైరల్‌గా మారిన వివాహం.. నిజమా? ప్రచారమా? అనే సందేహాల మధ్య వివాదం ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఒక యువకుడు ఒకేసారి ముగ్గురు అక్కాచెల్లెళ్లను వివాహం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

- ఉత్తరప్రదేశ్ (జై భీమ్ న్యూస్)

4

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నీట్ అంశంపై కాంగ్రెస్ ఆందోళన..

**న్యూఢిల్లీ, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం, ఆ అంశంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ గురువారం న్యూఢిల్లీలో భారీ స్థాయిలో నిర్వహించిన ధర్నాలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో కలిసి ఆందోళనలో పాల్గొన్న ఆమె, విద్యార్థుల డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ధర్నా సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై పారదర్శక దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వినాల్సిన ప్రభుత్వం, వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యతను విస్మరించి, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో వారి గళాన్ని వినాల్సిన ప్రభుత్వం, వారిపైనే లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకుని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం కేవలం ఒక పరీక్షకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, వారి ఎన్నో ఏళ్ల కృషి, తల్లిదండ్రుల ఆశలు, దేశ విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకానికి సంబంధించిన కీలక అంశమని డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఇలాంటి అత్యంత ప్రాధాన్యమైన విషయంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరగాలని, అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను వినాలని ఆమె సూచించారు. అయితే ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం విచారకరమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆమె విమర్శించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ముఖ్యంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశంపై తన మౌనం వీడి దేశ ప్రజలకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నిష్పాక్షికత, విశ్వసనీయతను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థుల నమ్మకాన్ని దెబ్బతీసే ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు పాల్గొని నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ, బాధ్యులపై కఠిన చర్యలు, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణతో పాటు లాఠీచార్జ్ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని మోదీ స్పందన

**లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవు ప్రధాని**

**న్యూఢిల్లీ(జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రశ్నాపత్రం లీక్ కావడం సాధారణ విషయం కాదని, ఇది లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదన కలిగించిన ఘటన అని పేర్కొన్నారు. విద్యార్థుల ఒక విద్యా సంవత్సరం వృథా కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని సుమారు 22 లక్షల మంది అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించిందని తెలిపారు. పేపర్ లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు, కఠినమైన శిక్షా నిబంధనల అమలుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ అంశంపై కేంద్ర మంత్రివర్గంలో చర్చించి, అవసరమైన సూచనలు స్వీకరించిన అనంతరం సంబంధిత బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో వీలైనంత త్వరగా ప్రవేశపెడతామని ప్రధాని వెల్లడించారు. ఇటీవల నీట్ పేపర్ లీకేజీ అంశంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు చేపట్టిన నిరసనలు విస్తృత చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో ప్రధాని స్వయంగా స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## నీట్ వివాదంపై మళ్లీ రాజకీయ దుమారం

**న్యూఢిల్లీ(జై భీమ్ న్యూస్)**

నీట్-యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వివాదం దేశ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేసిన వీడియోపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అర్ధరాత్రి విడుదల చేసిన ఆ వీడియో విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకునేలా కాకుండా, వారి మేధస్సును అవమానించే విధంగా ఉందని ఆయన ఆరోపించారు. సోషల్ మీడియా వేదిక లి'శ'లిలో స్పందించిన రాహుల్ గాంధీ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ప్రధానమంత్రి మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఇదిలా ఉండగా, పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన చర్యలపై కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని ప్రధాని మోదీ ప్రకటించిన నేపథ్యంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నీట్-యూజీ పరీక్షలో పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. కాంగ్రెస్‌తో పాటు పలువురు ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల రాహుల్ గాంధీ కూడా విద్యార్థులకు మద్దతుగా గాంధీ స్మృతి వరకు పాదయాత్ర నిర్వహించారు. మరోవైపు, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించినప్పటికీ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వివిధ విద్యార్థి సంఘాల నిరసనలు కొనసాగుతున్నాయి. దీంతో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా రాజకీయ, సామాజిక చర్చలకు కేంద్రబిందువుగా మారింది.

# దేశం ఎటు పోతుంది

**సుప్రీమ్ సీజే వాక్యాలు శోచనీయం**
**న్యాయస్థానానికి నచ్చని దేశ యువత!**
**సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి వాక్యాలపై దుమారం**
**కేసు విచారించేందుకు నిరాకరణ**
**దేశం ఎటు పోతుందో ఎవ్వరు పసిగట్ట లేకపోతున్నారు**
**అరాచక శక్తులను పోగుచేసి దాడులు చేయిస్తున్న ఆర్ఎస్ఎస్**
**ఎన్జీవో సంఘాలపై అబండాలు వేస్తున్న కేంద్రం**
**ఆర్ఎస్ఎస్ బిజెపి నడుపుతున్న ఎన్జీవో సంఘాలకు నిధులు ఎక్కడివి**
**సమయం లేదు కేసు విచారించలేమని తేల్చేసిన సుప్రీం**
**దేశ యువత ఆవేశపరులు కాదు ఆలోచనపరులు**
**దేశంలో పట్టు కోల్పోతున్న బిజెపి**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశ అత్యున్నత న్యాయస్థానం నిర్లక్ష్యంతో దేశ యువత విస్తుపోతున్నారని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ఢిల్లీ ప్రధాన ప్రాంతంలోని జంతర్ మంతర్ కూడలిలో దేశ యువత నిర్వహిస్తున్న భారీ ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వానికి ఒక్కసారిగా ఉలుక్కుపాటు ఏర్పడిందన్నారు. దేశ యువతను నిర్లక్ష్యం చేయడం వల్ల బిజెపి ప్రభుత్వం ఎదుర్కోబోయే గడ్డుకాలాన్ని భారతదేశంలోని ఉద్యమ మేధావులు ఎలా ఉంటుందో చూపించబోతున్నారంటూ వివరించారు. దేశంలో యువత చేస్తున్న ఉద్యమాలను తప్పుపడుతున్న కేంద్ర ప్రభుత్వం అదే తరహాలో కేంద్ర ప్రభుత్వం ఆలోచన మేరకు సుప్రీంకోర్టు సీజే ధర్నా జరుగుతున్న ప్రాంతంలో కేంద్ర పోలీస్ బలగాలు విద్యార్థి మేధావులను విపరీతంగా కొట్టి చంపుతుండగా కేంద్ర బలగాలతో మమేకమై లెక్కలేనంతమంది అరాచక శక్తులు మారణాయుధాలను ధరించి ధర్నా ప్రాంతంలో చొరబడి బ్యాడ్జీలు లేని పోలీస్ యూనిఫాములను ధరించి ధర్నా చేస్తున్న యువకులపై అతి కిరాతకంగా దాడి చేయుచుండగా విద్యార్థి మేధావులపై రక్తాలు కారేంతగా లాఠీ దెబ్బలు కనిపిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి మేధావుల పట్ల సుప్రీంకోర్టు సీజే వాక్యాలు తీవ్రమైన కలవరం రేపిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీజే వ్యాఖ్యానించిన మాటల్లో రెండు నెలల పాటు కొనసాగుతున్న ధర్నాను సంబోధిస్తూ అత్యున్నత న్యాయస్థానం సమయం వృధా చేసుకో దలుచుకోలేదంటూ విద్యార్థులపై దాడి జరిగిన వీడియోలను వీక్షించేంత సమయం మాకు లేదని అదే సందర్భంలో లాఠీ చార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని నమోదైన పిటిషన్ పై అత్యవసర విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని వేయబడిన కేసులో సుప్రీంకోర్టు వాదనలను వినడానికి నిరాకరించడం స్వయంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాకు ఆ కేసు విచారణ చేసే అంత సమయం లేదంటూ వాటితో పాటు విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి వీడియోలను చూడడానికి ఆసక్తిగా లేమంటూ తిరస్కరించడం దేశ ప్రజలను తీవ్రంగా కలిసి వేసిందని దేశ యువతను తీవ్రమైన నిరాశలోనికి నెట్టివేసిందని బాధ వ్యక్తం చేశారు.

**న్యాయవ్యవస్థలో న్యాయం జరిగిన..**

భారత రాజ్యాంగానికి ప్రధాన రక్షణకర్తగా నిలువాల్సిన అత్యున్నత న్యాయస్థానం, అత్యున్నత న్యాయస్థానంలోని ప్రధాన న్యాయమూర్తి రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యతకు పూర్తిగా సహకరించాల్సి ఉంటుందన్నది మరిచిపోయి దేశంలో జరుగుతున్న ప్రధాన అల్లర్లను దేశంలో జరుగుతున్న ప్రధాన ధర్నాలను దగ్గర కోణంలో వీక్షిస్తూ వాటిని పరిష్కరించే మార్గంలో పూర్తి బాధ్యతను వహించాల్సిన సందర్భాలను పక్కన పెడుతూ సమస్య పరిష్కారానికి మార్గం చూపకుండా ఉండడం సరైనది కాదన్నారు. ధర్నా స్థలంలో జరుగుతున్న ఘర్షణల పట్ల వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేయాల్సిన న్యాయస్థానం కోర్టులో వేయబడిన కేసులకు సమయం ఇవ్వకుండా అత్యవసర వాదనలను వినడానికి నిరాకరిస్తూ దాడులకు పాల్పడిన వ్యక్తులను పూర్తిగా రక్షించే ప్రయత్నం చేస్తున్నట్లుగా సీజే మాటలు బిజెపి అనుకూలంగా ఉన్నట్లుగా దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. దేశం మొత్తంలో ఎక్కడ న్యాయం జరగకపోయినా న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసే అటువంటి ప్రజలకు దినదినం గండంగా మారిపోతున్న న్యాయస్థానాల తీరును గమనిస్తూ తట్టుకోలేకపోతున్నారని దేశ ప్రజల ఇబ్బందులను దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ యువత పట్ల ఇంత నిర్లక్ష్యంగా మాట్లాడడం ప్రభుత్వానికి పక్షాన సానుకూలంగా స్పందించడం తట్టుకోలేకపోతున్నారని అన్నారు. విద్యా వ్యవస్థను కాపాడుకోవడంలో భాగంగా దేశ యువత చేస్తున్న పోరాటాలను విదేశీ కుట్రలంటూ తోషిపుచ్చుతూ కేంద్ర ప్రభుత్వం తమను తాముర‌క్షించుకునే ప్రయత్నంలో భాగంగా తమకు తామే సానుకూలంగా సంబోధించుకుంటూ అత్యున్నత న్యాయస్థానం పూర్తి మద్దతుతో సహకరిస్తున్న తీరుకు సరి సమానంగా సీజే మాటలు బిజెపికి అనుకూలంగా ఉన్నట్టుగా స్పష్టం చేస్తున్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పలికిన మాటలతో ఏకీభవిస్తున్న అన్ని రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు జంతర్మంతర్ ప్రాంతంలో జరుగుతున్న ధర్నాను పూర్తిగా వ్యతిరేకిస్తూ దేశంలో అశాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వంపై ఇతర దేశాల శక్తుల సహకారాన్ని అందిపుచ్చుకొని దేశంలో అశాంతిని నెలకొల్పుటకు యువత తప్పుడు మార్గాలు ఎంచుకొని ఉద్యమిస్తున్నారంటూ స్వయంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆరోపించడం సిగ్గుకరమన్నారు. నీట్ పరీక్ష వ్యవహారంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే వాటిని తప్పంటూ సంభోదిస్తున్న బిజెపి పెద్దలు దేశ యువతను పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక శక్తులకు మద్దతు తెలుపుతుందని పలు సందర్భాల్లో మాట్లాడుతున్న బిజెపి నాయకులు నీట్ పరీక్ష పత్రం లీక్ అవ్వడం నుండి మొదలుకొని నేటి వరకు విద్యార్థి మేధావులకు ఎందుకు స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయిందని సూటిగా నిలదీశారు. ఇప్పుడు నిర్వహించిన రీ ఎగ్జామ్స్ లో కూడా పలు రకాల తప్పులు దొర్లినాయంటూ పరీక్షకు హాజరైన విద్యార్థులు ఫలితాల రూపంలో పొందుకున్న పత్రాలను సోషల్ మీడియాలో బహిరంగంగా చూపిస్తూ దేశ యువతను ప్రభావిత పరుస్తున్నారని తెలిపారు. మొదటిసారి నిర్వహించిన పరీక్ష రద్దు చేయబడ్డాక రెండవసారి నిర్వహించబడిన రీ ఎగ్జామ్ లో కూడా తప్పులు జరిగాక దేశ యువత పరిస్థితి ఏందంటూ సూటిగా నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు ధర్నా చేస్తున్న విద్యార్థుల పట్ల నిర్లక్ష్యపు ఆలోచనలను అమలుపరుస్తూ దేశ యువతను అవమాన పరుస్తున్నారని నిలదీశారు. 12 సంవత్సరాలుగా దేశ యువత దేశంలోని విద్యా వ్యవస్థ పరంగా ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పట్ల ఇప్పటికీ ఎన్నోసార్లు ధర్నాలు జరిగాయని వాటికి ఏమాత్రం సమాధానం చెప్పలేని కేంద్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం దేశ విద్యా వ్యవస్థను సమూలంగా నాశనం చేసే ప్రయత్నం చేస్తూనే దేశ యువతను మతాల వైపు ఆకర్షితులయ్యే విధంగా అన్ని విధాల ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు. సంపూర్ణమైన విద్యతోనే దేశ భవిష్యత్తుకు రక్షణ ఉంటుందని గమనించిన యువత 12 ఏళ్లుగా దేశ విద్యా వ్యవస్థ నాశనం అవుతున్న విధానాల పట్ల ఉవ్వెత్తున ఎగిసిపడుతూ ఉద్యమాలు ధర్నాలు చేస్తున్న సందర్భంలో కేంద్ర పోలీస్ బలగాలు అరాచక, అసాంఘిక శక్తుల బలగాలు ఏకమై విద్యార్థులను ఎంత దారుణంగా కొడుతున్నారో దేశ ప్రజలందరూ చూస్తున్నారన్నారు. ప్రభుత్వాలపై ప్రజాస్వామ్య విధానంలో ఉద్యమాలు చేయడం దేశ పౌరుల హక్కు అని వాటిని పూర్తిగా నియంత్రించి, విద్యార్థులు చేస్తున్న ధర్నాలను అణిచివేసే కుట్రలను చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. దేశంలో ఉత్పన్నమవుతున్న ఎలాంటి సమస్యల పట్లనైనా అత్యున్నత న్యాయస్థానం అనేది నిజాయితీ వైపు నిలబడాలి గాని సమస్యను పరిగణలోనికి తీసుకోకుండా బిజెపి ప్రభుత్వ నాయకులు మాట్లాడుతున్న మాటల్లో భాగంగా విదేశీ కుట్రలంటూ స్వదేశంలో అరాచక శక్తులు విద్యార్థులను ప్రభుత్వం పైకి కుసుగోలుకుతున్నాయంటూ హీనంగా మాట్లాడడం తగదన్నారు. సమస్యను పరిష్కరించలేని కేంద్ర ప్రభుత్వం సమస్యను జటిలం చేస్తూ, కిరాతకంగా దాడులు జరుపుతున్న పట్టించుకోని అత్యున్నత న్యాయస్థానం దేశ యువత పట్ల దేశ ప్రజల పట్ల వాళ్ల ఉనికిని పూర్తిగా కోల్పోతున్నారన్నది మాత్రం పచ్చి నిజమన్నారు. దేశ యువతకు ఓపికతో పాటు మేధావితనాన్ని ఎలా ప్రదర్శించాలో రాజకీయ నాయకుల కన్నా న్యాయస్థాన పెద్దల కన్నా ఎక్కువగా తెలిసిన భూమి కలదని అన్నీ బాధలను అనుభవించి విద్యా హక్కులను కోల్పోతున్న సందర్భంలోనే దేశం గర్వించదగ్గ ఉద్యమాలు చేయబడుతున్నాయని వాటిని తప్పుపడుతూ వాటిని నిరాకరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నది న్యాయస్థానం తన వైఖరిని మార్చుకోవాలని అదే సందర్భంలో పోరాటంలో నిలబడుతూ యువతకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ యువతపై జరుగుతున్న అరాచక శక్తుల కుట్రలపై అరాచక శక్తుల అణిచివేతపై ఆరాచరశక్తుల దాడులపై అరాచక శక్తుల నియంత పోకడలపై దేశంలోని అన్ని రాష్ట్రాలలో యువత పూర్తిస్థాయిలో చైతన్యం అవుతున్నారని దేశ యువత పట్ల బీజేపీ అవలంబిస్తున్న ద్వంద వైఖరిని నిరసిస్తూ పూర్తిస్థాయిలో ఎదిరించడానికి సంసిద్ధమవుతున్న యువత దేశంలోని విద్యా వ్యవస్థను కాపాడుకోవడం కోసం లక్షల సంఖ్యలో కోట్ల సంఖ్యలో ఏకమవుతున్నారని ప్రతి రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా నిరసన సెగలు ధర్నాలు పూర్తిస్థాయిలో పెరిగిపోతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కాకుండా బీఆర్ఎస్ కూడా పూర్తిస్థాయి ఉద్యమానికి కార్యాచరణ ప్రకటించిందని విద్యార్థులు నిర్వహిస్తున్న ధర్నాలకు, ఉద్యమాలకు తెలంగాణ యువత లక్షల సంఖ్యలో హాజరయ్యే ఆస్కారం ఉందని తెలంగాణ పౌరుషం తెలంగాణ ఉద్యమ రూపం కేంద్రానికి పూర్తిస్థాయిలో సెగలాగా మారిపోతుందని దీనిబట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం విద్యార్థి మేధావుల ధర్నాలను అణిచివేయడం కన్నా విద్యార్థులు కొనసాగిస్తున్న న్యాయపోరాటాలను వాళ్ల ప్రధాన డిమాండ్లను పరిగణలోనికి తీసుకొని పరిష్కరిస్తే తప్ప రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వానికి యువత రూపంలో కోట్ల సంఖ్యలో వ్యతిరేకత రాబోతుందని దాని పరిణామం న్యాయస్థానంపై కూడా ఉండబోతుందంటూ అందులో భాగంగానే కేంద్రం కుట్రలను చేదిచడానికి పంజాబ్ యువత రంగంలోకి దిగారని కేంద్ర పోలీసు బలగాలతో కలిసి దేశ విద్యార్థి మేధావులపై దాడులు చేస్తున్న అరాచక శక్తుల భరతంపడుతూ తిరిగి ప్రతి దాడులు చేయడానికి దేశ యువత సన్నద్ధమవుతున్నారన్నారు. కేంద్రం అవలంబిస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి అన్ని విధాల సిద్ధపడుతున్న యువత రక్తాలు కారేలా దెబ్బలు తింటున్నారు అంటే దేశభక్తిని దేశ ఉనికిని అరాచక శక్తుల చేతుల నుండి కాపాడుకోవడానికి ప్రాణత్యాగాలకు సిద్ధమవుతున్నారని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇంత జరిగిన మౌనాన్ని ప్రదర్శిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలను దేశ యువతను విద్యార్థి మేధావులను అపహాస్యంగా అవమానంగా మాట్లాడడం ఏమాత్రం తగదన్నారు.




# నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని మోదీ స్పందన

**లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవు ప్రధాని**


**న్యూఢిల్లీ(జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రశ్నాపత్రం లీక్ కావడం సాధారణ విషయం కాదని, ఇది లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదన కలిగించిన ఘటన అని పేర్కొన్నారు. విద్యార్థుల ఒక విద్యా సంవత్సరం వృథా కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని సుమారు 22 లక్షల మంది అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించిందని తెలిపారు. పేపర్ లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు, కఠినమైన శిక్షా నిబంధనల అమలుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ అంశంపై కేంద్ర మంత్రివర్గంలో చర్చించి, అవసరమైన సూచనలు స్వీకరించిన అనంతరం సంబంధిత బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో వీలైనంత త్వరగా ప్రవేశపెడతామని ప్రధాని వెల్లడించారు. ఇటీవల నీట్ పేపర్ లీకేజీ అంశంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు చేపట్టిన నిరసనలు విస్తృత చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో ప్రధాని స్వయంగా స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా మైపాల్ రెడ్డి మరియు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మైపాల్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవాలయ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే టీఆర్ఆర్ శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం దేవాలయ చైర్మన్ మైపాల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పరిగి నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా,కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో యువకుడికి రూ.2 లక్షల చేయూత

### దాస్యం వినయ్ భాస్కర్ సేవా కార్యక్రమానికి ప్రశంసలు

**హన్మకొండ, 24 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, నిరుపేద యువత స్వయం ఉపాధి ద్వారా జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ చేపడుతున్న "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం మరో కుటుంబంలో ఆశల వెలుగులు నింపింది. ఉపాధి కోసం ఎదురుచూస్తున్న ఓ యువకుడికి రూ. 2 లక్షల విలువైన కిరాణా, జనరల్ స్టోర్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన సహాయాన్ని అందజేసి ఆదర్శంగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి గ్రామానికి చెందిన దరావత్ వినోద్ కుమార్ ఆర్థిక ఇబ్బందులతో స్వయం ఉపాధి ప్రారంభించలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న దాస్యం వినయ్ భాస్కర్, అతనికి శాశ్వత ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రూ. 2 లక్షల వ్యయంతో కిరాణా, జనరల్ స్టోర్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. దీంతో వినోద్ కుమార్ కుటుంబంలో కొత్త ఆశలు చిగురించాయి. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా దాస్యం వినయ్ భాస్కర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు చేయూత అందించడం గొప్ప విషయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ జిల్లా మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేటీఆర్ స్వయంగా లబ్ధిదారుడు దరావత్ వినోద్ కుమార్‌కు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు, అతని కుటుంబ సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు అందించిన ఈ సహాయం ద్వారా స్వయం ఉపాధి ప్రారంభించి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టుకుంటామని తెలిపారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన యువతకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు. అవసరమైన వారికి చేయూత అందించి వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ సామాజిక బాధ్యతను చాటుకుంటోందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత మంది నిరుపేదలు, యువత, మహిళలు, విద్యార్థులకు ఇలాంటి సహాయ కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.




# డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

### సర్వీస్ తుపాకీతో కాల్చుకున్నట్లు గుర్తింపు
### సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,జూలై23(జై భీమ్ న్యూస్):**

నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో వాష్‌రూమ్‌లో స్వామి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్వామి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలిలో కానిస్టేబుల్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'ఏదైనా తప్పు చేసి ఉంటే నేను మాత్రమే చేశాను. నా భార్య, పిల్లలు ఏ తప్పూ చేయలేదు. నా భార్య, పిల్లల్ని ఏమీ అనొద్దు. వాళ్లు మంచివాళ్లు. నేను చనిపోయిన తర్వాత ఎవరైనా నా భార్యను పిల్లల్ని వేధించినా, హింసించినా దెయ్యమై వదిలిపెట్టను. ఎందుకంటే వాళ్లు అంటే నాకు చాలా ఇష్టం. అమ్మని, అక్కని జాగ్రత్తగా చూసుకో' అంటూ కొడుకుకు సూచిస్తూ డైరీలో స్వామి సూసైడ్ నోట్ రాశారు. కానిస్టేబుల్ బలవన్మరణంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామి ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కానిస్టేబుల్ మృతదేహాన్ని డీజీపీ కార్యాలయం నుంచి ఉస్మానియా మార్చురీకి తరలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ అధికారులు అక్కడకు చేరుకుని ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. కానిస్టేబుల్ స్వామి రాసిన సూసైడ్ నోట్‌పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే స్వామి సూసైడ్‌కు బెట్టింగ్ కారణమని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే స్వామి కుటుంబసభ్యులు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కానిస్టేబుల్ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండి.. ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుందాం

### టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో హనుమకొండలో 2కే రన్
### కలెక్టరేట్ నుంచి కాళోజీ జంక్షన్ వరకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ




**హన్మకొండ, 23 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పలువురు అధికారులు పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) హనుమకొండ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం బ్రేక్ ఫ్రీ ఫ్రమ్ డ్రగ్స్ -- బిల్డ్ ఏ బ్రైట్ ఫ్యూచర్, సే నో టు డ్రగ్స్ నినాదాలతో హనుమకొండ కలెక్టరేట్ నుంచి కాళోజీ జంక్షన్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, హనుమకొండ అదనపు కలెక్టర్ రవి, వరంగల్ డీసీపీ ధారా కవిత తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలతో సే నో టు డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, విద్య, క్రీడలు, ఉపాధి వంటి సానుకూల మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై యువతలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీపీఆర్వో అయూబ్ అలీ, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్‌తో పాటు జర్నలిస్టు యూనియన్ బాధ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సే నో టు డ్రగ్స్, డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.

# ఇంటింటికీ చెట్టును ప్రారంభించిన సర్పంచ్

**నిజామాబాద్,జూలై23(జై భీమ్ న్యూస్):**

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ చెట్టు' కార్యక్రమాన్ని సర్పంచ్ విజయకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి మొక్కను స్వయంగా నాటి, ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కొత్తపల్లిని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. నేరేడు, వేప, మామిడి, చింత, రావి వంటి నీడనిచ్చే, ఔషధ గుణాలున్న మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చేయడమే నిజమైన బాధ్యత అని అన్నారు. గ్రామంలోని పార్కులు, రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాల్లో కూడా విస్తృతంగా మొక్కలు నాటి వాటికి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెలవు పెట్టినందుకు ఉద్యోగం నుంచి తొలగింపు

### టెక్ మహీంద్రా సంస్థ ఉద్యోగిని ఫిర్యాదు

**హైదరాబాద్,జూలై23(జై భీమ్ న్యూస్):**

ప్రముఖ ఐటీ సంస్థ టెక్ మహీంద్రాపై మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని భావన దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనారోగ్యం కారణంగా తాను, అనంతరం తన చిన్నారి ఆరోగ్యం బాగోలేక సెలవులు తీసుకున్న నేపథ్యంలో ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా సంస్థ ఉద్యోగం నుంచి తొలగించిందని ఆమె ఆరోపించారు. భావన తెలిపిన వివరాల ప్రకారం, అనారోగ్యంతో 13 రోజుల పాటు సెలవులో ఉన్న సమయంలో, అలాగే తన కుమార్తె అనారోగ్యం కారణంగా మరికొన్ని రోజులు సెలవు తీసుకున్నప్పటికీ, యాజమాన్యం ఈ-మెయిల్‌ల ద్వారా వెంటనే విధులకు హాజరు కావాలని ఒత్తిడి తెచ్చిందని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా వేధింపులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా, కార్యాలయంలో వాష్‌రూమ్‌కు వెళ్లాలన్నా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, ఉద్యోగులపై అత్యంత కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మహిళా ఉద్యోగులకు కుటుంబ బాధ్యతలు, చిన్నారుల సంరక్షణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఐటీ సంస్థలు మరింత మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. భావన ఫిర్యాదును స్వీకరించిన దుండిగల్ పోలీసులు ఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నారు. మరోవైపు, ఈ ఆరోపణలపై టెక్ మహీంద్రా యాజమాన్యం నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

# కేయూ అధ్యాపకుడు సోల్తి కిరణ్ కుమార్ గౌడ్‌కు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్

**కేయూ క్యాంపస్, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. ఆయన సాధించిన ఈ ఘనతపై విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, స్వగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ "ఏ కంపారేటివ్ అనాలిసిస్ ఆఫ్ సైకో–ఫిజికల్ ఫిట్‌నెస్ కాంపోనెంట్స్ అమాంగ్ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ అండ్ ఖో–ఖో ప్లేయర్స్" అనే అంశంపై విస్తృత పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనను తమిళనాడులోని అన్నామలై విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పి. సెంథిల్ పర్యవేక్షణలో పూర్తి చేసి సమర్పించారు. పరిశోధన నాణ్యతను పరిశీలించిన అనంతరం అన్నామలై విశ్వవిద్యాలయం ఆయనకు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ పరిశోధనలో విశ్వవిద్యాలయ స్థాయి పురుష, మహిళా కబడ్డీ, ఖో–ఖో క్రీడాకారుల మానసిక, శారీరక దృఢత్వానికి సంబంధించిన అంశాలను తులనాత్మకంగా విశ్లేషించారు. క్రీడాకారుల ప్రతిభ, శారీరక సామర్థ్యం, మానసిక స్థైర్యం, శిక్షణా విధానాల ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేయడం ద్వారా క్రీడారంగానికి ఉపయోగపడే విలువైన సూచనలను అందించినట్లు సహచర అధ్యాపకులు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని బొల్లికుంట గ్రామానికి చెందిన సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ విద్యారంగం, క్రీడారంగంలో తన ప్రతిభను చాటుకుంటూ ఈ అరుదైన విద్యార్హతను సాధించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యాపకులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు డాక్టర్ సోల్తి కిరణ్ కుమార్ గౌడ్‌ను ఘనంగా అభినందించారు. ఆయన సాధించిన ఈ డాక్టరేట్ విశ్వవిద్యాలయానికి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో పరిశోధన రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నేటి రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**ఎస్ఎఫ్ఐ పిలుపు**

**హనుమకొండలో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరిన ఎస్ఎఫ్ఐ నాయకులు**





**హనుమకొండ, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, అధ్యాపకులు, విద్యాసంస్థల యాజమాన్యాలు విజయవంతం చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పిలుపునిచ్చింది. బంద్‌కు ముందురోజు హనుమకొండ నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశమై బంద్ ఉద్దేశ్యాన్ని వివరించి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హనుమకొండ నగరంలోని వివిధ కళాశాలల్లో విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన ఎస్ఎఫ్ఐ నాయకులు, బంద్‌కు గల కారణాలను వివరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం ప్రకటించాలని కోరారు. కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను గుర్తించి బంద్‌కు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్య అనేది ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు అని, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేపడుతున్న ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు భాగస్వాములు కావాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని బంద్ విజయవంతానికి కృషి చేశారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి

**ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల అమానుష దాడిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలి**

**వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట 500 మంది విద్యార్థులతో పీడీఎస్‌యూ భారీ ధర్నా**

**హన్మకొండ, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

దేశ రాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగాన్ని తీవ్రంగా ఖండిస్తూ పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని, పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. సుమారు 500 మంది విద్యార్థులు, పీడీఎస్‌యూ నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల పేపర్ లీకేజీలు వరుసగా జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలతో పరీక్షా పత్రాలు లీక్ అవుతున్నాయని, దీని వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, అయితే ఆ హక్కును కేంద్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచివేస్తోందని ఆరోపించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం అత్యంత అమానుష చర్య అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షపై కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యల వల్ల తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత నీట్ విధానం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాత విధానంలోనే ప్రవేశ పరీక్షలను నిర్వహించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేసి, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాచర్ల బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఎడవెల్లి అనిల్, కమిటీ సభ్యులు ఎండి ఫర్హాన్, వంగవీటి మోహన్, పవన్ కృష్ణ, సుభాష్ చంద్రబోస్, నాయకులు వంగేటి మహేందర్, ప్రవీణ్, ప్రణయ్, అఖిల్, రమణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# కేజీబీవీ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



**హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి, 23 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించి ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. భీమదేవరపల్లి మండలం వంగర రోడ్డులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంతో పాటు వంటశాల, తరగతి గదులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆహార నాణ్యత, మెనూ అమలు, వంటశాల పరిశుభ్రతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికమైన ఆహారాన్ని అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న విద్యాబోధన, వసతి, భోజనం, తాగునీరు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. కేజీబీవీల్లో విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత, విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ రాజేష్, ఎంఈవో సునీతారాణి, ఎంపీడీవో వీరేశం, కేజీబీవీ ప్రత్యేకాధికారి జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఒకే మండపంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లను పెళ్లాడిన యువకుడు..

**వైరల్ వీడియోపై దేశవ్యాప్తంగా చర్చ**

**ఉత్తరప్రదేశ్ (జై భీమ్ న్యూస్)**

ఉత్తరప్రదేశ్‌లో వైరల్‌గా మారిన వివాహం.. నిజమా? ప్రచారమా? అనే సందేహాల మధ్య వివాదం ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఒక యువకుడు ఒకేసారి ముగ్గురు అక్కాచెల్లెళ్లను వివాహం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అమ్రోహా జిల్లా ధోరియా గ్రామానికి చెందిన రైతు రమేష్, సరోజ్, సావిత్రి, సంతోష్ అనే ముగ్గురు సోదరీమణులతో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నట్లు వీడియోల్లో కనిపిస్తోంది. వైరల్ వీడియోలో చాముండా ఆలయం సమీపంలో హవన్ వేదిక వద్ద అగ్నిసాక్షిగా పెళ్లి తంతు నిర్వహించడం, వధువుల మెడలో వరుడు పూలమాలలు వేయడం, అనంతరం సప్తపది నడవడం, వధువులు భర్త పాదాలకు నమస్కరించడం వంటి దృశ్యాలు ఉన్నాయి. మొదట ఈ వీడియోను చాలా మంది ప్రాంక్‌గా భావించినప్పటికీ, అనంతరం తాము నిజంగానే వివాహం చేసుకున్నామని చెబుతూ మరో వీడియో విడుదల చేయడంతో ఈ వ్యవహారం మరింత చర్చకు దారితీసింది. ఈ ఘటనలో హసన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బీజేపీ ఛైర్మన్ కూడా వీడియోలో కనిపించడం రాజకీయంగా వివాదానికి కారణమైంది. అయితే, తమ ఆలయ ప్రాంగణంలో ఎలాంటి వివాహం జరగలేదని చాముండా ఆలయ పూజారులు స్పష్టం చేశారు. దీంతో ఈ వివాహం ఎక్కడ జరిగింది? వీడియోలో కనిపించిన దృశ్యాల అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హిందూ సంఘాలు ఈ ఘటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా, సోషల్ మీడియాలో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు దీనిని వ్యక్తిగత నిర్ణయంగా సమర్థిస్తుండగా, మరికొందరు చట్టబద్ధత, సామాజిక విలువల పేరుతో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవలే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఖాతాలు ప్రారంభించిన ఈ ముగ్గురు సోదరీమణులు కేవలం 27 వీడియోలతోనే లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకుని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారినట్లు సమాచారం. వివాదం మరింత ముదరడంతో ప్రస్తుతం ఆ యువకుడు, ముగ్గురు సోదరీమణులు మీడియా ముందుకు రావడానికి నిరాకరిస్తున్నారు. అయితే, ఈ వివాహం చట్టబద్ధంగా నమోదైందా? నిజంగానే వివాహం జరిగిందా? లేక సోషల్ మీడియా ప్రచారం కోసమే ఈ వీడియోలు రూపొందించారా? అనే అంశాలపై ఇప్పటివరకు సంబంధిత అధికారులు లేదా ఇరు కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన యువతి

**పోలీస్ వ్యాన్‌కు అడ్డంగా నిలబడి ఆందోళనకారుల విడుదలకు యత్నం**

**సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో**

**ముంబై,జూలై23(జై భీమ్ న్యూస్):**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ, పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ.. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలోని ముంబైలో చోటుచేసుకున్న ఓ ఘటన నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆందోళనకారులను తీసుకెళ్తున్న పోలీసు వ్యాన్‌కు ఓ యువతి అడ్డుగా నిలిచి నిరసన తెలిపారు. దాదర్‌లోని శివాజీ పార్క్ సమీపంలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో రియా యాదవ్ అనే యువతి ఈ సాహసానికి పాల్పడ్డారు. వర్షంలో హుడీ, టోపీ ధరించి పోలీసు వ్యాన్ ఎదుట నిల్చున్న ఆమెను చూసి.. అక్కడి నిరసనకారులు మరింత రెచ్చిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో అప్పటికే అదుపులోకి తీసుకున్న కొందరు నిరసనకారులను పోలీసులు విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రియా స్పందిస్తూ.. 'పోలీసులు తమ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించడం లేదు. వారు బాధ్యతగా వ్యవహరించకపోతే పౌరుల కోసం మేమే బాధ్యత తీసుకుంటాం' అని అన్నారు. తాను విద్యార్థిని కాకపోయినప్పటికీ.. విద్యార్థుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతిస్తానని ఆమె చెప్పుకొచ్చారు. మరోవైపు.. ఢిల్లీలో నిరసనకారులపై టియర్‌గ్యాస్, లాఠీఛార్జ్ వంటి ఘటనలనూ ఆమె ఖండించారు. రియా యాదవ్.. నటి, మోడల్, పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు లక్ష మంది వరకు ఫాలోవర్స్ ఉన్నారు. పలు మ్యూజిక్ వీడియోల్లో నటించిన ఆమె.. ఇటీవల 'దిల్‌బారా' అనే సాంగ్‌తో మెరిశారు. అలాగే 'రియాసత్' పేరుతో ఓ చేనేత వస్త్రాల బ్రాండ్‌నూ నిర్వహిస్తున్నట్టు సమాచారం.

# స్వయం ఉపాధికి చేయూతగా 'గిఫ్ట్ ఏ స్మైల్'





**కేటీఆర్ చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**
**పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు పోచంపల్లి ఫౌండేషన్ సేవలు అభినందనీయం**
**సేవా కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి**

**హనుమకొండ, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించి తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం మరోసారి మానవతా విలువలను చాటిచెప్పింది. హనుమకొండ జిల్లాలోని శ్రీ సత్యసాయి గార్డెన్‌లో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కే. తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులైన మహిళలకు స్వయంగా కుట్టు మిషన్లను అందజేశారు. కుట్టు మిషన్లను అందుకున్న మహిళలు తమ కుటుంబ పోషణకు ఆదాయ మార్గం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన కేటీఆర్, మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబాభివృద్ధికి, సమాజ పురోగతికి బలమైన పునాది అని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావడానికి అవసరమైన సహకారం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అనేక నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. పోచంపల్లి ఫౌండేషన్ చేపడుతున్న "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా కేవలం వస్తువులు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, లబ్ధిదారులకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి జరుగుతోందని ఆయన అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి ద్వారా గౌరవప్రదమైన జీవనం గడిపే అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేందుకు కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న పరిశ్రమలు, టైలరింగ్ కేంద్రాలను ప్రారంభించి తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత మంది లబ్ధిదారులకు ఇలాంటి సహాయ కార్యక్రమాలను విస్తరించేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కుట్టు మిషన్లను అందుకున్న మహిళలు మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఉపాధి అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు అందిన కుట్టు మిషన్లతో స్వయం ఉపాధి ప్రారంభించి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తామని తెలిపారు. తమలాంటి నిరుపేద మహిళలకు అండగా నిలిచిన పోచంపల్లి ఫౌండేషన్, కేటీఆర్ మరియు కార్యక్రమ నిర్వాహకులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సత్యసాయి గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పోచంపల్లి ఫౌండేషన్ సభ్యులు, మహిళా లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షించారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాల్లో చిరునవ్వులు పూయించడం నిజమైన సామాజిక సేవకు నిదర్శనమని సభలో పాల్గొన్నవారు కొనియాడారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా వరుణయాగ పూర్ణాహుతి

**రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురవాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించిన మంత్రి కొండా సురేఖ**
**ప్రకృతి సమతుల్యత, రైతాంగ సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో వరుణయాగాలు**

**హైదరాబాద్, 23జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజల ఆయురారోగ్యాలు, ప్రకృతి సమతుల్యత నెలకొనాలని ఆకాంక్షిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించిన వరుణయాగ పూర్ణాహుతి కార్యక్రమంలో తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, హోమాగ్ని జ్వాలల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పుణ్యకార్యక్రమంలో మంత్రి స్వయంగా పూర్ణాహుతి సమర్పించి, తెలంగాణ ప్రజల సంక్షేమం, రైతుల శ్రేయస్సు, ప్రకృతి అనుగ్రహం కోసం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో ప్రకృతిని దైవస్వరూపంగా భావించి ఆరాధించే గొప్ప సంప్రదాయం ఉందని అన్నారు. వరుణయాగం అనేది కేవలం ఒక వైదిక క్రతువు మాత్రమే కాకుండా, ప్రకృతి సమతుల్యత, సమృద్ధిగా వర్షాలు, ప్రజల సంక్షేమం కోసం చేసే మహత్తర ఆధ్యాత్మిక సంకల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవడంతో రైతులు ఆనందంగా వ్యవసాయ పనులు సాగించాలని, చెరువులు, నదులు, జలాశయాలు నిండుకుండల్లా కళకళలాడాలని, తెలంగాణ పచ్చని పంటలతో సస్యశ్యామలంగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని తెలిపారు. ఈ సంకల్పంతోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ప్రభుత్వం అవసరమైన కార్యాచరణను అమలు చేస్తోందని తెలిపారు. అదే సమయంలో మానవ ప్రయత్నాలకు దైవ అనుగ్రహం కూడా తోడవ్వాలనే సంకల్పంతో రాష్ట్రంలోని దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. "ప్రకృతిని జయించమని కాదు, ప్రకృతితో కలిసి జీవించమని మన సంస్కృతి బోధిస్తుంది. పంచభూతాలను దైవస్వరూపాలుగా భావించే భారతీయ జీవన విధానంలో ప్రకృతిపట్ల కృతజ్ఞత, బాధ్యత ఎంతో గొప్పవి. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రకృతి కూడా సహకరించాలని ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ, వేద సంప్రదాయాలను పరిరక్షిస్తూ వరుణయాగాలు నిర్వహిస్తున్నాం. వేదకాలం నుంచి ప్రకృతి అనుగ్రహం కోసం యజ్ఞయాగాదులు నిర్వహించే సంప్రదాయం కొనసాగుతోంది. అదే ఆధ్యాత్మిక భావనతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నాం" అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. పూర్ణాహుతి అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి తెలంగాణ అంతటా పచ్చదనం వెల్లివిరియాలని, ప్రతి గ్రామం, ప్రతి పొలం సస్యశ్యామలంగా మారాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రత్యేకంగా ప్రార్థించారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, ఉప కార్యనిర్వహణాధికారి భాస్కర్, ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను మంత్రికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, వేదపండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వేదఘోషల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.



# హెచ్ఆర్ఎంఎస్ అమలుపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**వీలైనంత త్వరగా పోర్టల్‌లో ఉద్యోగుల నమోదు పూర్తి**
**జిల్లా సహకార అభివృద్ధి, సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూలై23(జై భీమ్ న్యూస్) :**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (హెచ్ఆర్ఎంఎస్) అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, పోర్టల్‌లో ఉద్యోగుల నమోదు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. లెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో జిల్లా సహకార అభివృద్ధి, సమన్వయ కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఎండ్ ఆఫ్ డే ప్రక్రియ పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. హెచ్ఆర్ఎంఎస్ అమలు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య కార్యక్రమమని.. దీన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగులందరి వివరాలను హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో ఆలస్యం లేకుండా నమోదు చేయించాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతికత, పరిపాలనా సహాయాన్ని సంఘాలకు అందించి, పెండింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా పీఏసీఎస్‌లలో ఎండ్ ఆఫ్ డే ప్రక్రియ పురోగతిని కూడా సమీక్షించి.. దీన్ని పూర్తిచేయకపోవడం వల్ల హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఇతర డిజిటల్ కార్యక్రమాల అమలుపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. అందువల్ల పెండింగ్‌లో ఉన్న అన్ని సంఘాల్లో ఈవోడీ ప్రక్రియను అత్యవసర ప్రాధాన్యతతో వెంటనే పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి అధికారులు రోజువారీగా పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా సహకార అధికారి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో, ఇతర క్షేత్రస్థాయి అధికారులు పీఏసీఎస్ సీఈవోలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. మావేశంలో జిల్లా సహకార అధికారి ఎన్.అజితకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా మత్స్య అధికారి సీహెచ్ సౌభాగ్య చక్రాణి, కేడీసీసీబీ, నాబార్డు తదితర విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ

**పసిబిడ్డతో వచ్చిన మహిళ భూ సమస్యపై వెంటనే స్పందన.. జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆదేశాలు**
**వృద్ధ రైతుకు భూభారతి ద్వారా రీ సర్వే చేసి భూధార్ అందిస్తామని భరోసా**





**హైదరాబాద్, 23బిజూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజా సమస్యలను నేరుగా విని, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి వారం గాంధీభవన్ వేదికగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఓ మహిళ తన పసిబిడ్డను వెంట తీసుకుని గాంధీభవన్‌కు చేరుకుని తన భూ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చింది. ఆమె సమస్యను ఎంతో ఓపికగా విన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. బాధితురాలి సమస్యను ఆలస్యం చేయకుండా చట్టబద్ధంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మంత్రి స్పందించిన తీరుపై మహిళతో పాటు అక్కడున్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ఇది ప్రజల ప్రభుత్వం. ఎలాంటి భయం అవసరం లేదు. ప్రతి పేదవాడికి, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తుంది. మీ సమస్యను ప్రభుత్వం తన సమస్యగా భావించి పరిష్కరిస్తుంది" అని భరోసా ఇచ్చారు. అదే కార్యక్రమంలో మరో వృద్ధ రైతు తన భూమికి సంబంధించిన సరిహద్దుల వివాదం, సర్వే సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వినతిని పరిశీలించిన మంత్రి, భూభారతి ద్వారా సంబంధిత భూమికి తిరిగి సర్వే నిర్వహించి, పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "ధైర్యంగా ఉండండి... మీ భూమిని భూభారతి ద్వారా రీ సర్వే చేయించి, భూధార్ కూడా అందేలా చర్యలు తీసుకుంటాం. మీకు ఎలాంటి అన్యాయం జరగదు" అని మంత్రి వృద్ధ రైతుకు భరోసా కల్పించారు. దీంతో వృద్ధుడు మంత్రి పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ప్రతి వారం నిర్వహిస్తున్న "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు. మధ్యవర్తుల అవసరం లేకుండా మంత్రులే స్వయంగా అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడటం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, గృహాలు, ఉపాధి, ఇతర ప్రజా సమస్యలకు సంబంధించిన అనేక వినతులు మంత్రికి అందాయి. ప్రతి వినతిని పరిశీలించిన మంత్రి సంబంధిత శాఖల అధికారులకు సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నేరుగా వినేందుకు ప్రభుత్వం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. మంత్రులు స్వయంగా సమస్యలు విని, వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం పెరిగిందని అన్నారు. ప్రజలకు చేరువగా పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమం ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని కార్యక్రమానికి హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

# బ్యాటరీ పేలి బాలుడు మృతి

**ఆసిఫాబాద్,జూలై23(జై భీమ్ న్యూస్):**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన నికాడి శారద-గణెళిశ్ దంపతుల పెద్ద కొడుకు లోకేశ్ (14) స్థానిక పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం లోకే శ్ ఇంట్లో కరెంట్ స్విచ్‌బోర్డు వద్ద బ్యాటరీలతో సరదాగా వివిధ ప్రయోగాలు చేశాడు. ఒ కసారిగా పెద్ద శబ్దంతో బ్యాటరీ పేలగా లోకేశ్ ముఖం, చేతులు పగిలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. బాలుడిని సిర్పూర్-టీ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

# తిరుమలను రాజకీయాలకు వేదికగా వాడొద్దు: భానుప్రకాశ్

**న్యూఢిల్లీ,జూలై23(జై భీమ్ న్యూస్) :**

తిరుమలను రాజకీయాలకు వేదికగా మార్చొద్దని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. సనాతన ధర్మాన్ని రాజకీయాలకు వాడొద్దని వైసీపీ నేతలను హెచ్చరించారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని 24 గంటల్లోనే పున: ప్రతిష్ఠించామని స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా మీడియాతో భాను ప్రకాశ్ రెడ్డి గురువారం మాట్లాడారు. వైసీపీ హయాంలో దేవాలయాలపై దాడులు జరిగాయని విమర్శించారు. కరుణాకర్ రెడ్డి ఆధారాలతో మాట్లాడాలని భాను ప్రకాశ్ రెడ్డి సవాల్ చేశారు. టీటీడీ నిధుల మళ్లింపుపై వైసీపీని ప్రశ్నించారు. ఎన్డీఏ హయాంలో దేవాలయాల పరిపాలన పారదర్శకంగా సాగుతోందని వ్యాఖ్యానించారు. ఏ అంశంపైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలను భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు.

# 40 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా బ్యాలెట్ పద్ధతిలో తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు

**రాష్ట్ర అధ్యక్షుడిగా నాయికోటి రాజు ఘన విజయం**
**రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత**
**నూతన అధ్యక్షుడు నాయికోటి రాజు**

**హైదరాబాద్, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం 40 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా అత్యంత పారదర్శకంగా బ్యాలెట్ పద్ధతిలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం సంఘ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ కేకే గార్డెన్ వేదికగా రిటైర్డ్ సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంఘ ప్రజాస్వామ్య సంప్రదాయాలను బలోపేతం చేస్తూ నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 43 ఓట్లు పోలయ్యాయి. అందులో నాయికోటి రాజు 23 ఓట్లు సాధించగా, పారేపల్లి నాగరాజు 15 ఓట్లు పొందారు. దీంతో నాయికోటి రాజు స్పష్టమైన ఆధిక్యంతో తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఫలితాల ప్రకటన అనంతరం ఎన్నికల ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలోని 23 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు నూతన రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజును ఘనంగా సన్మానించి, శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. సంఘం నాయకులు, డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని రేషన్ డీలర్లు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించగల నాయకత్వం నాయికోటి రాజు అందిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు డీలర్ల ఐక్యతను పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి, రేషన్ డీలర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన వ్యక్తిగత విజయం కాదని, రాష్ట్రంలోని ప్రతి రేషన్ డీలర్ విజయం అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, పరిపాలనా, సంక్షేమ సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. డీలర్ల హక్కుల పరిరక్షణ, పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల సాధన, కమిషన్ పెంపు, సంక్షేమ పథకాల అమలు, సేవా నిబంధనల్లో అవసరమైన మార్పులు, ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత పటిష్టం చేస్తూ, ప్రతి రేషన్ డీలర్‌కు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాటం కొనసాగిస్తామని నాయికోటి రాజు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఈ ఎన్నికలు సంఘ ఐక్యతకు, పారదర్శకతకు నిదర్శనంగా నిలిచాయని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో సంఘాన్ని ముందుకు నడిపిస్తామని ఆయన అన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికాయని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ సభ్యుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇచ్చే సంఘంగా మరింత బలోపేతం అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడి నాయకత్వంలో రేషన్ డీలర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం సంఘం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందనే విశ్వాసాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# తనపై సిఐడి ఆరోపణలు నిరాధారం

**తన వాదనను పూర్తిగా పక్కనపెట్టారు**
**వీడియో విడుదల చేసిన నటి జత్వానీ**

అమరావతి,జూలై23(జై భీమ్ న్యూస్): తనపై ఆరోపణలు నిరాధారమని.. తప్పుడు కేసు పెట్టారని ముంబై సినీ నటి జత్వానీ తీవ్రంగా ఖండించారు. తనతో పాటూ తన కుటుంబ సభ్యులపై 2024లో ఏపీలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఈ కేసును కుట్రపూర్వకంగా నమోదు చేశారని, దర్యాప్తులో తన వాంగ్మూలం, తన వాదనను పూర్తిగా పక్కనపెట్టారని పేర్కొన్నారు. దాదాపు రెండున్నర సంవత్సరాల పోరాటం తర్వాత తన కుటుంబ సభ్యులు నిర్దోషులుగా తేలినా, తాజాగా దాఖలైన 20 పేజీల సీఐడీ ఛార్జ్‌షీట్‌లో తనపై నిరాధార ఆరోపణలు చేశారని వీడియోలో వెల్లడించారు. కుక్కల విద్యాసాగర్ తన ఖాతాలో జమ చేసిన సుమారు రూ.4.5 లక్షలు తాను చేసిన పనికి ఇచ్చిన పారితోషికమేనని, స్వచ్ఛందంగా ఇచ్చిన ఆ మొత్తాన్ని నేరానికి ఆధారంగా చూపడం సరైందికాదని జత్వానీ అన్నారు. ఈ సందర్భంగా జత్వానీ మాట్లాడుతూ.. 'ఇంకా రావాల్సిన డబ్బు అడిగిన విషయాన్ని కూడా తప్పుగా చిత్రీకరించారు. కుక్కల విద్యాసాగర్ బ్యాగ్ గ్రౌండ్ మంచిది కాదని తెలిసి అతన్ని తిరస్కరించా. కానీ, అతడు నగ్న సెల్ఫీలు పంపి వేధించాడు. అదే ఫొటోను ఇప్పుడు సీఐడీ 'అభ్యంతరకర ఫొటో'గా చూపించడం విచారం. ఫిర్యాదుదారుడితో నా పరిచయం, ఆర్థిక లావాదేవీలు దాదాపు పదేళ్ల క్రితమే ముగిశాయి. రూ.4.5 లక్షల లావాదేవీని రూ.1.32 కోట్లుగా చూపడం, బ్లాక్‌మెయిల్, ఎక్స్‌టార్షన్, ర్యాకెట్ వంటి ఆరోపణలు పూర్తిగా అసత్యం. ఇదే అంశాలపై గతంలో న్యాయస్థానంలో విచారణ జరిగింది. 2025లో విద్యాసాగర్‌తో పాటు ముగ్గురు సస్పెండ్ అయిన సీనియర్ ఐపీఎస్ అధికారులపై చర్యలు నమోదయ్యాయి. 2025లో విద్యాసాగర్‌తో పాటు ముగ్గురు సస్పెండ్ అయిన సీనియర్ ఐపీఎస్ అధికారులపై చర్యలు నమోదయ్యాయి. ఇప్పటికైనా నిష్పాక్షిక దర్యాప్తుతో నిజం వెలుగులోకి రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# శరవేగంగా రాజధాని అమరావతి నిర్మాణం

**అమరావతి,జూలై23(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతోందని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధికి రైతుల త్యాగమే కారణమని పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలతోనే అమరావతి నిర్మాణం ఇంత పెద్దఎత్తున జరుగుతోందని వెల్లడించారు. జగన్ హయాంలో అసెంబ్లీలో 30 వేల ఎకరాలకు తక్కువ కాకుండా రాజధాని ఉండాలని మద్దతు ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో అయోమయం సృష్టించారని ఆగ్రహించారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ వచ్చి చూడాలని హితవు పలికారు. ఎడ్యుకేషన్ హబ్‌గా అమరావతి మారుతుందని చెప్పుకొచ్చారు. ఎస్ఆర్ఎం, విట్, బిట్స్ పిలానీ వంటి ప్రముఖ విద్యాసంస్థలు ఇక్కడకు వస్తున్నాయని వెల్లడించారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ, కళాశాల కూడా రాబోతున్నాయని చెప్పుకొచ్చారు. రైల్వేస్టేషన్, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, టెక్, సాఫ్ట్‌వేర్ రంగానికి సంబంధించిన నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# విద్యార్థుల నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం





**నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది**
**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**
**కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్**

**కేయూ క్యాంపస్, 23 జూలై 2026 జై (భీమ్ న్యూస్)**

విద్యార్థులు తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా చేపట్టిన నిరసనలను బలప్రయోగంతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా ప్రొఫెసర్ డాక్టర్ సంగాని మల్లేశం, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ హాజరయ్యారు. అనంతరం వారు దేశంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థుల ఆందోళనలు, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా కేంద్ర బలగాలు లాఠీచార్జ్ చేసి వారిపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థులను రక్షించాల్సిన ప్రభుత్వం వారిపై బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ అనేది కేవలం ఒక పరీక్షకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, అది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో పాటు దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతకు సంబంధించిన అత్యంత కీలకమైన సమస్య అని ఆయన పేర్కొన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాసే విద్యార్థుల ఆశలను ప్రశ్నాపత్రాల లీకేజీలు ఛిద్రం చేస్తున్నాయని, నిజాయితీగా శ్రమించిన విద్యార్థులకు ఇది తీవ్ర అన్యాయమని అన్నారు. దేశ అభివృద్ధికి యువతే పునాది అని, అలాంటి యువత భవిష్యత్తును నిర్ణయించే పోటీ పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా, విశ్వసనీయంగా నిర్వహించే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. అయితే వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు రాకుండా మొండి వైఖరి అవలంబించడం బాధాకరమని అన్నారు. పేపర్ లీకేజీ కేసుల కోసం కేవలం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం మాత్రమే సరిపోదని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పరీక్షా వ్యవస్థలో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకురావడంతో పాటు ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని ఆదర్శప్రాయమైన శిక్షలు విధించాలని ఆయన కోరారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మాట్లాడిన ప్రొఫెసర్ డాక్టర్ సంగాని మల్లేశం, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ కూడా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. విద్యా వ్యవస్థలో పారదర్శకతను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని, విద్యార్థుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సంస్కరణలు చేపట్టాలని సూచించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, పరిశోధకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని నీట్ పేపర్ లీకేజీ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించే విధంగా పారదర్శక విధానాలను అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

**క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు**
**రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక**

**హైదరాబాద్,జూలై23(జై భీమ్ న్యూస్):**

2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# భూ వివాదంలో.. సినీ నిర్మాతలపై కేసులు

**వ్యాపారవేత్త రవిశంకర్ ఫిర్యాదు**

**హైదరాబాద్,జూలై23(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న భూవివాదం నేపథ్యంలో ప్రముఖ సినీ నిర్మాత సి. కల్యాణ్, నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణతో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యాపారవేత్త కాంతమనేని రవిశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూబ్లీహిల్స్‌లోని ఉమెన్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న ఎ÷-లాట్ నంబర్?89పై యాజమాన్య వివాదం కొనసాగుతోంది. ఈ స్థలం తమదేనంటూ సి. కల్యాణ్, బూరుగుపల్లి శివరామకృష్ణ గతంలో కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 10న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, సదరు స్థలం ఫిర్యాదుదారు కాంతమనేని రవిశంకర్ ఆధీనంలోనే కొనసాగాలని, అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించరాదని ఆదేశించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా నిందితులు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గేటు, తాళాలు ధ్వంసం చేశారని, అక్కడ ఉన్న సామగ్రిని చెల్లాచెదురు చేసి, సిబ్బందిని బెదిరించడంతో పాటు నిర్మించిన గదిని కూడా కూల్చివేశారని రవిశంకర్ ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

**ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జూలై23(జై భీమ్ న్యూస్):**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు! పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

# విద్యార్థుల భవిష్యత్ నాశనం చేసిందే బిజెపి

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే**
**మోడీ ట్వీట్‌పై రాహుల్, అభిజిత్ దీప్కె**

**న్యూఢిల్లీ,జూలై23(జై భీమ్ న్యూస్):**

నీట్ పేపర్ లీకేజీపై దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఉద్యమాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం స్పందించింది. పేపర్ లీకేజీ బాధ్యులపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని గురువారం ఉదయం ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తెలిపారు. అయితే ప్రధాని మోదీ ట్వీట్‌పై లోకసభ విపక్ష నేత, సీజేపీ గట్టి కౌంటర్ ఇచ్చాయి. విద్యార్థుల జీవితాలను దెబ్బ తీసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆరోపించాయి. ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్‌పై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు.విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నేరానికి పాల్పడిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మరోవైపు సీజేపీ కూడా మోదీ ప్రకటనపై దీటుగా స్పందించింది. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలన్నారు.

# ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియలో ఇంటింటి ప్రచారం

**18వ డివిజన్ 139వ బూత్ పరిధిలో ఓటరు దరఖాస్తుల సేకరణ**

**ప్రజల వద్దకే వెళ్లి ఫారాలు స్వీకరించిన బీఎల్ఓ, బీఎల్ఏలు**





**వరంగల్, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంలో భాగంగా హనుమకొండ 18వ డివిజన్‌లోని 139వ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కలిసి ఓటర్లను నేరుగా కలిసి ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను సేకరించారు. ఇంటింటికీ వెళ్లిన బృందం ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించింది. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, సవరణ, చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణకు సంబంధించిన ఫారాలను ఓటర్లతో పూర్తిగా నింపించి, వాటిని అక్కడికక్కడే స్వీకరించింది. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ, బీఎల్ఏ జన్ను స్వరూప, వాస్కుల విజయ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సందెల లాజర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు జన్ను వివేక్, పోగుల అశోక్, గుండేటి శ్యామ్, బైరపాక డేవిడ్ రాజ్, జన్ను ప్రేమ్, పోలేపాక భాస్కర్, అలాగే భారత రాష్ట్ర సమితి నాయకులు, బీఎల్ఓ జన్ను మహేష్, రెడ్డి రమేష్, కొల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బృందం ఇంటింటికి వెళ్లి ఓటర్ల నుంచి దరఖాస్తులను సేకరించడంతో పాటు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించింది. ప్రతి అర్హత కలిగిన ఓటరు ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్లపై సీపీ ప్రత్యేక నజర్





**ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశం**

**వరంగల్, 23 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణా, జాతీయ రహదారులు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో భాగంగా గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి జాతీయ రహదారి--163పై హనుమకొండ--హైదరాబాద్ ప్రధాన మార్గంలోని కరుణాపురం నుంచి పెంబర్తి వరకు తరచూ ప్రమాదాలు జరుగుతున్న 10కి పైగా బ్లాక్ స్పాట్లను సీపీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు కారణమవుతున్న పరిస్థితులను అధికారులతో కలిసి సమగ్రంగా అధ్యయనం చేశారు. జాతీయ రహదారి నుంచి గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు, డివైడర్ ఓపెనింగ్‌ల వద్ద రాత్రివేళ వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, దిశా నిర్దేశక సూచికలు, రిఫ్లెక్టివ్ సైన్ బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి వెంట ఉన్న మద్యం దుకాణాల వద్ద అస్తవ్యస్తమైన వాహనాల పార్కింగ్ కారణంగా రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేలా వ్యాపారులకు సూచనలు చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో మాట్లాడిన సీపీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరుణాపురం వద్ద పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరగా, అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు. అనంతరం జాతీయ రహదారి--163పై ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారిని అత్యవసరంగా ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను సీపీ పరిశీలించారు. అందులో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య సదుపాయాలతో పాటు ప్రమాద సమాచారం అందినప్పుడు సిబ్బంది స్పందించే విధానం, సేవల నిర్వహణపై ఆరా తీశారు. ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందేలా మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ట్రాఫిక్ అదనపు డీసీపీ రాయల ప్రభాకర్ రావు, ఘనపూర్ ఏసీపీ భీంశర్మ, ఎన్‌హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, మేనేజర్ లింగయ్య, ఇన్‌స్పెక్టర్లు వేణు, చేరాలు, ఎస్ఐలు నవీన్ కుమార్, శ్రవణ్ కుమార్, ఆర్ఎస్ఐ నవీన్‌తో పాటు రోడ్డు రవాణా, ఎక్సైజ్, జాతీయ రహదారి అథారిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవ శాంతియుత మహాదీక్షలను విజయవంతం చేయాలి

**దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్ మాదిగ పిలుపు**

**హైదరాబాద్, 23 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో ఆగస్టు 3 నుంచి 7వ తేదీ వరకు చేపట్టనున్న శాంతియుత మహాదీక్షలను విజయవంతం చేయాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక (డిసీఐవి) వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉద్యమించి తమ రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధనకు పోరాడాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవులు, చర్చి నాయకులు, బిషప్‌లు, పాస్టర్ ఫెలోషిప్‌లు, దళిత సంఘాలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, మహిళలు, వివిధ ప్రజాసంఘాలు ఈ మహాదీక్షల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "మతం వ్యక్తిగతం.. కులం సామాజికం" అనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని ఈర్ల కుమార్ అన్నారు. మతం మారినంత మాత్రాన సమాజంలో దళితులపై కొనసాగుతున్న కుల వివక్ష అంతరించిపోవడం లేదని పేర్కొన్నారు. సామాజిక వివక్ష కొనసాగుతున్నంతకాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక పీడన నుంచి విముక్తి, ఆత్మగౌరవం కోసం అనేక మంది దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించినప్పటికీ వారి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మతం మారిన వ్యక్తిని సమాజం ఇప్పటికీ అతని కుల నేపథ్యం ఆధారంగానే చూస్తోందని పేర్కొన్నారు. అందువల్ల దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే డిమాండ్‌ను కేవలం రిజర్వేషన్లు లేదా ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశంగా కాకుండా సామాజిక న్యాయం, సమానత్వానికి సంబంధించిన అంశంగా చూడాలని కోరారు. 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కాస్ట్స్) రాష్ట్రపతి ఉత్తర్వుల కారణంగా క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులకు ఎస్సీ హోదా వర్తించకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతర కాలంలో సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన అర్హులైన దళిత వర్గాలకు ఎస్సీ హోదా విస్తరించినప్పటికీ దళిత క్రైస్తవుల డిమాండ్ మాత్రం ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. భారత రాజ్యాంగంలోని సమానత్వం, వివక్షకు వ్యతిరేకమైన హక్కులు, మత స్వేచ్ఛ స్ఫూర్తికి అనుగుణంగా దళిత క్రైస్తవుల సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కులం పుట్టుకతో ఏర్పడే సామాజిక గుర్తింపని, మతం మారినంత మాత్రాన సమాజంలో ఉన్న కుల వివక్ష పూర్తిగా తొలగిపోదని పేర్కొన్నారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులను కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం ఎవరో ఇచ్చే దానం కాదని, దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక అసమానతను సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ఎంపీలు గళమెత్తాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దళిత క్రైస్తవులు తమ హక్కుల కోసం సంఘటితంగా గొంతెత్తాలని, బలమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ సంస్థలు కూడా తమలోని దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను గుర్తించి వారికి అండగా నిలవాలని కోరారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే లక్ష్యంతో దళిత క్రైస్తవ ఐక్యవేదిక నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఆగస్టు 3 నుంచి 7 వరకు నిర్వహించనున్న దళిత క్రైస్తవ శాంతియుత మహాదీక్షల్లో బిషప్‌లు, పాస్టర్లు, చర్చి నాయకులు, దళిత మరియు దళిత క్రైస్తవ సమాజాలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, కుల సంఘాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, ఆరిశం శంకర్, ఈర్ల హరినాథ్, జన్ను మధుకర్, పాస్టర్లు దామెర రమేష్, కర్ర కిరణ్, మాదారపు రాజు, మురళి, పులి శ్రీకాంత్ మాదిగ, బస్కె నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**హనుమకొండలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు**

**జూలై 26న చేపట్టనున్న బంద్‌కు మద్దతు కోరిన కార్మిక నాయకులు**



**హనుమకొండ, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరుతూ పరకాల పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హనుమకొండలోని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి తమ సమస్యలను వివరించారు. సమావేశంలో కార్మిక సంఘం నాయకులు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలు, కార్మికుల భద్రత, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన ప్రయోజనాలు, ప్రమాద బీమా, వైద్య సహాయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యేకు వివరించారు. వారికి అవసరమైన గుర్తింపు, సంక్షేమ సౌకర్యాలు, పని ప్రదేశాల్లో భద్రత, కనీస వేతనాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం ప్రతినిధులు ఈ నెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల బంద్ గురించి ఎమ్మెల్యేకు వివరించి, కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించేలా తన వంతు సహకారం అందించాలని కోరారు. వారి వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే జూలై 26న చేపట్టనున్న బంద్‌కు సంబంధించిన అంశాలపై కూడా సానుకూలంగా స్పందించినట్లు కార్మిక నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో పరకాల పట్టణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం అధ్యక్షుడు పసుల అన్నస్వామి, బాలాజీ, వేణుగోపాల్, ముంజాల రాజు, బొచ్చు రమేష్, వావిలాల పురుషోత్తం, ఏడుకొండలు, ఇబ్రాయిల్, గూడెల్లి పైడి, సాదుపాని, ఇనుగాల సాంబయ్య, మాలాద్రి, మాట్ల సాగర్, రవి తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కార్మిక నాయకులు మాట్లాడుతూ, తమ సమస్యలను ఓపికగా విని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని, కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు.

## పరకాల ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

### అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమీక్ష

**హన్మకొండ, 23 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

పరకాల ఇందిరా మహిళా డెయిరీని త్వరగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను కోరారు. డెయిరీ ఏర్పాటుకు అవసరమైన వనరులను సమకూర్చడంలో సంబంధిత శాఖలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, డీఆర్డీవో మేన శ్రీను, ఇతర అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీకి పాలు సరఫరా చేసేందుకు కొత్తగా పలువురు మహిళా పాడి రైతులు నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదైన మహిళా పాడి రైతులకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా రాయితీపై గేదెలను అందించే అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. డెయిరీ నిర్వహణకు అవసరమైన వనరులు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించాలని డెయిరీ అధికారులకు సూచించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పాడి రైతులకు ఆర్థిక భరోసా కలిగించేలా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పరకాల ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డెయిరీ ద్వారా పాల సేకరణతో పాటు పాల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, అదనపు డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత, పరకాల మహిళా డెయిరీ చైర్‌పర్సన్ అరుణ, జనరల్ మేనేజర్ జె. కృష్ణ, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సృజన్ కుమార్, టెక్నికల్ మేనేజర్ ఆర్యా అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. నా కొడుకు నా సినిమాలు చూసి గర్వపడాలి. అతను అసౌకర్యంగా ఫీలయ్యే పాత్రలు నేను చేయాలనుకోవడం లేదు. అందుకే ఇప్పుడు ప్రతి కథను చాలా ఆలోచించి ఎంపిక చేసుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల 'టాక్సిక్' సినిమాలో యశ్‌తో కలిసి నటించిన కియారా అద్వానీ రొమాంటిక్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో కాజల్ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి.

## రాజకీయ ఎంట్రీ ఆధారంగా రూపొందిన జననాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కికి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది.విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్. శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే 'జన నాయకుడు'లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొందింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.

## టాక్సిస్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం

కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల



కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.